## బొట్టుపెట్టి.. ఆహ్వానించి



మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 13: ఈనెల 15వతేదీన జరిగే సీఎంకేసీఆర్ సభకు భారీగా తరలిరావాలంటూ మహిళలకు ఇంటింటా బొట్టుపెట్టి ఆహ్వానించారు. హుస్నాబాద్ పట్టణంలోని 2, 15, 19 తదితర వార్డుల్లో శుక్రవారం ఇంటింటికి వెళ్లి సీఎంకేసీఆర్ సభకు తరలిరావాలంటూ కోరారు. సీఎంకేసీఆర్ సభకు రావాలని, కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను గెలిపించాలంటూ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజినీ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు మహిళలను ఆహ్వానించారు. పేదప్రజల సంక్షేమంకోసం కృషిచేస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని, మరోమారు బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలన్నారు. మనందరి సంక్షేమంకోసం పాటుపడుతున్న కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆయా వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో మున్సిపాల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, వాల సుప్రజ, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యుడు బొల్లం శ్రీలత, ఎండీ అయూబ్, బీఆర్‌ఎస్ నాయకురాలు పావనీగౌడ్ ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను లక్ష మెజార్టీతో గెలిపిద్దాం
- ప్రతిపక్షాల మాటలతో ఆగం కావద్దు
- రాష్ట్ర ఆయిల్‌పామ్, రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి సోమిరెడ్డి



మల్‌చెర్వుతండాలో మాట్లాడుతున్న ఎడ్ల సోమిరెడ్డి

అక్కన్నపేట, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోనే తొలి ప్రజా ఆశీర్వాద సభ ఈ నెల 15న హుస్నాబాద్‌లో జరుగుతున్నదని, కుటుంబ సమేతంగా బహిరంగ సభకు పెద్ద ఎత్తున్న తరలిరావాలని రాష్ట్ర ఆయిల్‌పామ్, రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు, ప్రోగ్రాం మండల ఇన్‌చార్జి ఎడ్ల సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గోవర్ధనగిరి, రేగొండ, మల్‌చెర్వు తండా, మసిరెడ్డితండా, ధర్మారం, నందారం, కపూర్‌నాయక్‌తండా, పోతారం(జే), రామవరం గ్రామాల్లో సీఎం కేసీఆర్ సభ సన్నాహాక సమావేశాన్ని పార్టీ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి తొలి సభ హుస్నాబాద్‌లో నిర్వహిస్తున్నందున ఇక్కడి స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను లక్ష మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఎన్నికల సమరానికి సిద్ధం కావాలన్నారు. కార్యకర్తలు, నాయకులను బీఆర్‌ఎస్ కడుపుల పెట్టుకొని చూసుకుంటుందన్నారు. నెల రోజులు కష్టపడితే ఐదేండ్లపాటు సీఎం కేసీఆర్ సారథ్యంలో జరిగే అభివృద్ధి పనుల్లో భాగస్వాములమవుతామన్నారు. గతంతో పోల్చుకుంటే హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అక్కన్నపేట మండలం నుంచి సీఎం సభకు భారీగా తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన అక్కన్నపేట మండలానికి ఉజ్వల భవిష్యత్ ఉన్నదన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి ఊరిలో 80శాతం మన పార్టీ కుటుంబ సభ్యులే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో అదే స్థాయిలో ఓటింగ్ జరిగి ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోయి ఆగమవుతామన్నారు. ఇన్నాళ్లు కష్టపడి అభివృద్ధి చేసుకున్న తెలంగాణ మళ్లీ అన్ని రంగాల్లో వెనుకబడిపోతుందన్నారు. పార్టీ అఖండ విజయానికి సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోతు బీలునాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఇసంపల్లి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాస శ్రీనివాస్, బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు పుల్లూరి శ్యామ్, యూత్ మండలాధ్యక్షుడు చిట్యాల సంపత్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మిట్టపల్లి రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులున్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్‌కు ముగిసిన టెండర్లు

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 13: హుస్నాబాద్ మున్సిపల్ షాపింగ్‌కాంప్లెక్స్ అద్దెకు సంబంధించి టెండర్ల గడువు శుక్రవారంతో ముగిసింది. అద్దె రూంలకు సంబంధించి రూ.2 వేలతో 17 మంది దరఖాస్తు చేసుకున్నట్లు మున్సిపల్ ఆర్‌ఐ కృష్ణ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వాటిని మాత్రమే పరిశీలించి షెటర్లు కేటాయిస్తామని తెలిపారు.

## చేర్యాల సర్కిల్‌లో రూ.2,10,400 పట్టివేత

చేర్యాల, అక్టోబర్ 13: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఆదేశాల మేరకు స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్స్ ఆధ్వర్యంలో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అందులోభాగంగా శుక్రవారం మద్దూరు చెక్‌పోస్టు వద్ద ఒక వ్యక్తి నుంచి ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.93,400 సీజ్ చేశారు. అలాగే కొమురవెల్లి గ్రామ శివారులో చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయగా ఒక వ్యక్తి నుంచి రూ.లక్షా 17వేలు ఎలాంటి ఆధారాలు లేక పోవడం వలన సీజ్ చేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ట్రెజరీ ఆఫీస్‌కు పంపించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సరే డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మోడల్ ఆఫ్ కండక్ట్ డబ్బులకు సంబంధించిన ధ్రువపత్రాలు చూపించి డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.

## సతీశ్‌కుమార్ విజయం సాధించాలని పూజలు



మొక్కుకుంటున్న ఎంపీపీ

అక్కన్నపేట, అక్టోబర్ 13: హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వొడితెల సతీశ్‌కుమార్ ముచ్చటగా మూడోసారి విజయం సాధించాలని ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలునాయక్ శుక్రవారం సూర్యపేట జిల్లా ఎర్రవరం బాల ఉగ్రన్రింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మూడోసారి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ లక్ష మెజార్టీతో గెలువాలని మొక్కుకున్నట్లు చెప్పారు. హుస్నాబాద్‌లో జరిగే సీఎం కేసీఆర్ తొలి ఎన్నికల సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయం వద్ద పూజలు చేశారు.

## చేర్యాల సెకండ్ ఎస్సైగా రామ్మోహన్



చేర్యాల, అక్టోబర్ 13: చేర్యాల సెకండ్ ఎస్సైగా శుక్రవారం బి.రామ్మోహన్ బాధ్యతలు చేపట్టారు. సాధరణ ఎన్నికల దృష్ట్యా రామ్మోహన్ కాగజ్‌నగర్ నుంచి చేర్యాలకు బదిలీపై వచ్చారు. ఎస్సై రామ్మోహన్‌ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోహెడ సత్తా చాటుదాం

- సీఎం సభకు 8వేల మందిని తరలిస్తాం
- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి



మాట్లాడుతున్న కర్ర శ్రీహరి, ఆవుల మహేందర్

కోహెడ, అక్టోబర్ 13: హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఈనెల 15న నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు కోహెడ మండలం నుంచి 8వేల మందిని తరలిస్తామని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ సభకు మంచి స్పందన వస్తున్నదన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో పర్యటించగా ప్రతి గ్రామంలో భారీ స్పందన లభిస్తున్నదన్నారు. కోహెడ మండలానికి 160 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గౌరవెల్లి రిజర్వాయర్‌ను గత పాలకులు 1.3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించతలపెట్టగా ముఖ్యమంత్రి కేసీఆర్ 6.5 టీఎంసీలకు పెంచి నిర్మించారన్నారు. అలాగే మండలంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హుస్నాబాద్ నియోజకవర్గంపై ఎనలేని ప్రేమ చూపిస్తున్నారని, దానిని కాపాడుకోవటం ఇక్కడి నాయకులు, కార్యకర్తల కర్తవ్యం అన్నారు. సభకు ప్రజలను భారీగా తరలించి సత్తా చాటుతామన్నారు.

### రాజిరెడ్డికి సన్మానం

బీఆర్‌ఎస్ మండల కన్వీనర్‌గా నియమితులైన మండల పరిషత్ వైస్ చైర్మన్ తడ్కల రాజిరెడ్డిని సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు మధుసూదన్‌రావు, కొక్కుల సురేశ్, తిప్పారపు శ్రీకాంత్, భూంపల్లి సంజీవరెడ్డి, నాయకులు పొన్నాల లక్ష్మణ్, పేర్యాల రాజేశ్వర్‌రావు, కర్ర రవీందర్, జాగిరి కుమారస్వామి, కోహెడ పరశురాములు, సంది శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని తిరుపతి, బద్దం తిరుపతిరెడ్డి, బత్తిని తిరుపతి, అబ్దుల్ రహీం, పోలవేని కుమారస్వామి, చిన్న మహేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



గోవర్ధనగిరిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

అక్కన్నపేట, అక్టోబర్ 13: మండలంలోని గోవర్ధనగిరి, రేగొండ, ధర్మారం, పోతారం(జే), రామవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ సంజీవ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, వైద్య శిబిరం తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు లిస్ట్‌లో మార్పులు, చేర్పులకు అవకాశం ఉన్నదని చెప్పారు. తహసీల్దార్ వెంట ఆర్‌ఐ యాదగిరి, బీఎల్‌వోలు ఉన్నారు.

## సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 13: రాజకీయపార్టీలు ప్రచారం నిర్వహించుకునేందుకు తప్పనిసరిగా సువిధ పోర్టల్‌లో దరఖాస్తు సమర్పించాలని హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.బెన్‌షాలోమ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సభలు, సమావేశాలు, లౌడ్‌స్పీకర్లు, కార్యాలయాలు, ర్యాలీలు, ప్రచారం, వాహనం, ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, కరపత్రాల పంపిణీ కోసం తప్పనిసరిగా అనుమతి పొందాలని సూచించారు. ఇందుకు సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసి కార్యాలయంలో అనుమతులు పొందాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు

చేర్యాల, అక్టోబర్ 13: మండలంలోని ఆకునూరుకు చెందిన పెంటపర్తి లింగారెడ్డి అనే రైతు గురువారం కాడెద్దు దాడిలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఉల్లెంగుల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగుల ఏకనందం శుక్రవారం బాధిత రైతు కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించారు. రూ. 5 వేలు ఆర్థికసాయం గ్రామ యువకుల ద్వారా అందజేశారు.

## చిన్న బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 13: హుస్నాబాద్ పట్టణంలో శనివారం జరిగే చిన్నబతుకమ్మకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు. హనుమాన్‌నగర్‌తోపాటు పలు వార్డుల్లోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించే చిన్న బతుకమ్మ పండుగ కోసం స్థలాలను చదును చేసే కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో బతుకమ్మలు ఆడుకునేలా స్థలాలను సిద్ధం చేయడంతోపాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

## నేడు గాగిల్లాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభ

బెజ్జంకి, అక్టోబర్ 13: మండలంలోని గాగిల్లాపూర్‌లో శనివారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సభకు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరవుతారని, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ విభాగాల సభ్యులు, భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.